# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 10 డిసెంబర్ 2023 : పేజీలు 12


## ఘనంగా సోనియాగాంధీ
# జన్మదిన వేడుకలు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్:తెలంగాణ ప్రజల అభిష్టాన్ని గౌరవిస్తు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బెరవకుండా ప్రత్యేక రాష్ట్రాన్ని బహుమతిగా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష్యురాలు సోనియాగాంధీ తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకున్నారని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు.

మిగతా 2లో

# బస్ ఫ్రీతో జోష్




ముషీరాబాద్, మేజర్ న్యూస్: సిటీ బస్ ఉచిత ప్రయాణం తో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారు.ఫ్రీ అందంతో త్రిల్ ఫీలవుతున్నారు.సకుటుంబంగా బస్ ప్రయాణాలు చేస్తూ సంతోష పడటం కన్పించింది.కండక్టర్స్ మాత్రం రోజూ బిజీ హా ఉండేవారు కాస్తా ఉదాసీనంగా అయోమయంగా కన్పించారుఉచిత బస్ పై పురుషులు కుల్లు కోవడం కన్పించింది.ఈ అంశంపై గరం గరం గా వాదోపవాదాలు పెట్టుకోవడం ప్రయాణికులు మాట్లుకోవ డం కన్పించింది.ప్లస్ మైనస్ లు చర్చించు కోవడం కన్పించింది.అందరి ముఖాల్లో సంతోషం కన్పించింది.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కసారి జనాలు ఫీల్ అయ్యే అవకాశం ఈ సిటీ బస్ ఉచిత ప్రయాణం చక్కగా ప్రచారం చేసిన్నట్ల యింది అని చెప్పవచ్చు.

## మహాలక్ష్మి-ఆరోగ్యశ్రీ పథకాలను మహిళలు-రోగులు
# పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధిం చిన మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5లక్షలనుంచి రూ. 10లక్షల మేరకు పెంచుతూ తీసుకువచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను హైదరాబాద్ జిల్లాలో నేటినుంచి అమలు అవుతున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయంకింద రూ. 10లక్షలను ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేదలందరికి ఉచితంగా వైద్యంను అందిస్తున్నారు. జిల్లాలోని 27 ప్రభుత్వ

మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి మద్దతు తెలిపిన
# 13 బీసీ సంఘాలు
### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఏ. రేవంతా రెడ్డి కు 13 బిసి సంఘాల పూర్తి మద్దతుతో పాటు, ఇటీవల జరిగిన అసీంబ్లీ ఎన్నికల్లో అఖండా విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఏ. రేవంతా రెడ్డి కు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ . ఆర్. కృాఎష్ణయ్య అభినందనలు తెలియజేసారు. బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర 26 బిసి కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృాఎష్ణ ఆధ్వర్యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బీసీ భవన్ లో 13 బీసీ సంఘాలతో జరిగిన సమావేశ చర్చల సారాన్నిఆర్. కృాఎష్ణయ్య ప్రెస్ క్లబ్లో వెల్లడించారు . గత కెసిఆర్ ప్రభుత్వం తొలగించిన 26 బిసి కులాలను తిరిగి బిసి జాబితాలో కాంగ్రెస్ తమ ఎన్నికల మానిఫెస్టో లో భాగంగా, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తక్షణమే తిరిగి బిసి జాబితాలో చేర్చాలని అయన విజ్ఞప్తి చేసారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత అయన హుందాతనం ప్రవర్తిస్తున్న తీరు, ప్రజా సమస్యల పరిష్కరానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వంటి పనులు ప్రజా ప్రభుత్వం గొప్పదనం కనిపిస్తుందని తెలిపారు. తెలంగాణలోని బీసీ ఎస్సీ ఎస్టీలు రేవంత్ పై అనేక ఆశలు పెట్టుకున్నారని అన్నారు.గత ప్రభుత్వం నిరంకుశంగా, ప్రజా వ్యతరేకంగా ప్రవర్తించడంతోపాటు బిసి లను పూర్తిగా విస్మరించిందని గుర్తు చేశారు. బిసి సంఘాలు, నిరుద్యోగులు పోరాటాలు చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసి లకు మానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు

మిగతా 2లో

## మహాలక్ష్మి-ఆరోగ్యశ్రీ పథకాలను మహిళలు-రోగులు

# పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి :**ఆసుపత్రులతోపాటు 56 ప్రైవేట్ ఆసుపత్రులు,85 పి.హెచ్.సి.లల్లో ఈ పథకంద్వారా 1672 రకాల వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ పథకంద్వారా పేదలకు నగదు రహిత చికిత్స అందిస్తారని,నగరంలోని పెద్ద ఆసుపత్రులైన ఉస్మానియా,గాంధీ ఆసుపత్రుల్లో పేదవారికి అన్ని రకాల వైద్య సేవలు అందుతాయన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం ఇచ్చే నిధులద్వారా ఆసుప6తులను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని,దీనికి పత్రికా ప్రతినిధులుకూడ సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు,బాలికలు,వృద్ధ మహిళలు,ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఇది వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని,దీంతోపాటు రాష్ట్ర ప్రగతికి తోడ్పాడుతుందని,దీంతోపాటు రాష్ట్ర ప్రగతికూడా ఉపయోగపడతారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐదు లక్షల మంది రోజు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారని,ఇకనుంచి ఈ సంఖ్య బాగా పెరుగుతుందని,దీనికి తగినట్టుగానే,ఆర్టీసివారు అదనపు బస్సులను కేటాయిస్తారని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో ఈ రెండు పథకాలను ఉపయోగించుకుని వీటిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో రవికుమార్,ఆర్టీసి రీజినల్ మేనేజర్ వరప్రసాద్,జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ మహబూబ్ పాషాతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప పడిపూజకు రావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం దూలపల్లికి చెందిన చింతల దేవేందర్ యాదవ్, మధు సూధన్ యాదవ్ లు శనివారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 10వ తేదీన జరిగే శ్రీ అయ్యప్ప పడిపూజకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఉద్యమకారులు సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కేసిఆర్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అన్నారు. శనివారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో ఫోరం ముఖ్య నాయకులతో కలిసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు అనంతరం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.... అమరవీరుల త్యాగాలకు చెల్లించిన సోనియాగాంధీ , తెలంగాణ ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. తమ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోనియమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుతున్నామని చెప్పారు. ఉద్యమకారులపై ఉన్న కేసులను తొలగించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవోను జారీ చేయడం హర్షించదగిన విషయమని తెలిపారు. ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చడమే కాకుండా కంచ తొలగింపుతో నిజమైన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ఉద్యమకారులకు సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కెసిఆర్ కు పలుమార్లు చెప్పిన పెడచెవిన పెట్టాడని ఆవేదన చెందారు. ఉద్యమకారులకు రేవంత్ 250 గజాల స్థలంతో పాటు పెన్షన్ ఇస్తామనడం కొన్ని ఏళ్లుగా తాము చేస్తున్న ఉద్యమాల ఫలితమేనని వెల్లడించారు. వీటితోపాటు ఉద్యమకారులను నిరంతరం ఆదుకునేందుకు ఉద్యమకారుల సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల విషయములో మాట తప్పిన కేసీఆర్ ను తాము ముందుండి 119 నియోజకవర్గాల్లో ప్రచారం చేసి ఓడగొట్టామనే విషయం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ సాధనలో ప్రజలందరినీ ఏకతాటిపై జేఏసీ ఏర్పాటుతో నడిపిన కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ,కోశాధికారి జంగా సుదర్శన్ ,వైస్ చైర్మన్ పరిధుల శ్రీనివాస్ గౌడ్ ,నాయకులు అంజిపురం వెంకటేష్ గౌడ్, దేనిగా విష్ణువర్ధన్, సురేందర్ రెడ్డి ,నరేందర్ గౌడ్, యాదిరెడ్డి ,ఇంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి

## ఎండి మొయిజ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృఎద్ధి జరుగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మొయిజ్ అన్నారు. శనివారం కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు సలీం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎండి మోయిజ్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెడతారని అన్నారు. ఇవాళ తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని తెలిపారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుంది అని తెలిపారు. నాది తెలంగాణ అని చెప్పే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు అని అన్నారు. ఇక్కడి ప్రజల కోసమే సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారు అని తెలిపారు. ఇవాళ ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది అని అన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అప్పుల్, కిన్ను, ఇమ్రాన్ షాదబ్, సురేష్, విశ్వనాథ్, మహి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



చందానగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ హై కోర్టు బార్ కౌన్సిల్ లో అడ్వకేట్ గా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డిప్రమాణ స్వీకారం చేశారు. బి ఎస్ సి, ఎమ్ ఎస్ సి పూర్తి చేసిన ఆమె గత మూడు సంవత్సరాలుగా 2020 -2023 ఉస్మానియా యూనివర్సిటీ లో లాయర్ () విద్య అభ్యసించి గత అక్టోబర్ లో ఉత్తీర్ణురాలై ఆదివారం తెలంగాణ హై కోర్టు బార్ కౌన్సిల్ లో నవతా రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ వృాఎత్తిని గౌరవంగా బావిస్తూ పేద వారి కష్టాసుఖల్లో పాలుపంచుకుంటు వారికి సహాయసహకారాలు అందిస్తానని. పేద వారికి న్యాయం అందేలా నా వృాఎత్తి ధర్మాన్ని నిర్వహిస్తానని, న్యాయవాది వృాఎత్తికి రాజ్యాగం ప్రకారం నడుచుకుంటానని, తెలుయచేస్తూ, అడ్వకేట్ గా ప్రమాణం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి మద్దతు తెలిపిన

# 13 బీసీ సంఘాలు

**మొదటి పేజీ తరువాయి :**ముఖ్యంగా ,పంచాయతీరాజ్ రేజర్వేషన్లు 20 నుండి 42 శతం పెంచాలని, విద్య, ఉద్యోగాల రేజర్వేషన్లు 25 నుండి 52 శా తం వరకు పెంచాలని, కులగణన చేపట్టాలని, ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ ఆర్. కృాఎష్ణయ్య కోరారు. చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ల కోసం ఈ నెల 13 14 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. 14న జరిగే మహా ధర్మాలో పాల్గొనేందుకు బీసీలు ఢిల్లీకి ఉప్పెనలా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఆళ్ల రామకృాఎష్ణ మాట్లాడుతూ.... బిసి జాబితా నుండి 26 బిసి కులాలను తొలగించి కెసిఆర్ దగా చేసాడని మండిపడ్డారు. గత పది సంవత్సరాల నుండి తొలగించిన 26 బిసి కులాల విద్యార్థి ,యువత ,విద్య, ఉద్యోగ అవకాశాలు దొరకక తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు నియంతృాఎత్వ చేర్యలకు పాల్పడ్డ కెసిఆర్ ను, ఈ ఎన్నికల్లో తాము ఓడించి తగిన బుద్ధి చెప్పామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తొలగించిన 26 బిసి కులాలను బిసి జాబితాలో చేర్చి న్యాయం చేయాలనీ ఆళ్ల రామకృాఎష్ణ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృాఎష్ణ, రాష్ట్ర నేతలు కోట్ల శ్రీనివాస్, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీల వెంకటేష్, భూపేష్ సాగర్, వేముల రామకృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి :**సోనియాగాంధీ 77వ జన్మదినమును పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, సీనియర్ నాయకులు భవానిశంకర్, ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రహ్మత్‌నగర్ చౌరస్తా, ఎస్పీఆర్‌హిల్స్‌లో వారు పెద్ద సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సోనియాగాంధీ పుట్టినరోజు శుభాకాంక్షలతో ఉన్న కేక్‌కట్ చేసి కేక్‌తో పాటు పండ్లను అందరికి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి అలాగే ప్రజల సంక్షేమం కోసం అమలుపరిచిన పథకాలను పేర్లు మారుస్తు గత ప్రభుత్వాల నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి చేసిన ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు గ్రహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సోనియాగాంధీ ఆశిస్తున్న బంగారు తెలంగాణ సాధ్యపడుతుందని ప్రజలు నమ్మి పార్టీకి విజయాన్ని కట్టబెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుంది అలాగే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను తప్పకుండా అమలుపరచడానకి కార్యచరణ సైతం ప్రారంభించాము నేటినుండి తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రాయాణం హామీ నిజం చేయడమే దీనికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అఖండ విజయానికి కారణం ఆప్ మేనిఫెస్టో




### ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం హర్షణీయం అని ఆప్ మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్ లు అన్నారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తో కలసి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా హేమ జిల్లోజు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాపీ కొట్టిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ అఖండ విజయానికి ఆప్ మేనిఫెస్టో కారణమని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలో, పంజాబ్ లో ఉచిత విద్య, వైద్యం, నీరు, విద్యుత్తు, మహిళలకు ఉచిత రవాణా, మరియు నెలవారీ భత్యం గురించి ఆప్ చేసిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా ప్రజాదరణ పొందుతుందని ఆమె తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హామీలను తెలంగాణ కాంగ్రెస్ కాపీ కొట్టినా వాటిని సక్రమంగా అమలు చేయాలనీ ఆమె కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదింపజేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దానిని చెత్త బుట్టలో వేసినట్లు కనిపిస్తుందని, పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలనీ ఆమె డిమాండ్ చేసారు. నర్సింగ్ యమునా గౌడ్ మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం అభినందనీయం అని అన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఢిల్లీ, పంజాబ్ ఆప్ ప్రభుత్వాలు దేశంలోనే ముందువరసలో ఉన్నాయని, అరవింద్ కేజ్రీవాల్ స్ఫూర్తిని ఆదర్శ్ అంగ తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను ఆరునెలలలోపు అమలు చేయాలనీ ఆమె విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఆప్ అధికార ప్రతినిధి అఫ్సహా, నేతలు మౌనిక, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంను అమలు చేసినందుకుగాను సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే మహలక్ష్మి పథకంను,మహిళలకు కేవలం రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌లను అందజేసే పథకాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించడంపట్ల ఏ.ఐ.సి.సి. అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి చారిత్రాత్మకమైన దర్బార్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ, బి బ్లాకు అధ్యక్షులు చంటి బాబు,గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్,ముంగి రఘుపాల్‌రెడ్డి, వినోద్‌సింగ్, గిరి,అబ్దుల్ హమీద్,రాంకుమార్,గజేరే కిషన్,హబీబ్,వనజా,గోవర్ధన్‌రెడ్డి, సియాజ్ గిరిజా సుజాత పప్పి,హమీద్,హబీబ్‌లు పాల్గొని సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను దిగ్విజయంగా



నిర్వహించేందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డి ఎంతో సమర్థుడైన వ్యక్తిఅని, ఆయన హయంలో అప్పులమయంగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులనుంచి గట్టెక్కిస్తారని వారు అశాభావాన్ని వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పాలనలో చోటుచేసుకున్న అవినీతి-లంచగొండి తనాన్ని ప్రజలముందు బట్టబయలు చేయాలి : సి.ఆర్. స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మొట్ట మొదటి రాష్ట్ర సి.ఎం.గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. హాయంలో చోటుచేసుకున్న అవినీతి,లంచగొండితనం,వివిధ రకాల స్కామ్‌లు,బినామీ పేర్లతో భూకబ్జాలకు పాల్పడడం, ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేసిన మాజీ సి.ఎం. కె.సి.ఆర్.మీద ఏలాంటి పక్షపాతం లేకుండ నిష్పక్షపాతంగా న్యాయ విచారణ జరిపేందుకు ఈ కేసును సి.బి.ఐ.చేత న్యాయ విచారణ జరిపి, ప్రజా ధనాన్ని కల్వకుంట కుటుంబంనుంచి రికవరీ చేయాలని టి.డి.పి. గ్రేటర్ మహిళా నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరులతో స్వరూపారాణి మాట్లాడుతూ మాజీ సి.ఎం. కె.సి.ఆర్. గత ఐదేళ్ళనుంచి తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా తీర్చిదిద్దుతున్నట్లు,తెలంగాణ అక్షరాల దనిక రాష్ట్రంగా తీసుకువస్తున్నట్లు చెబుతూ,రాష్ట్ర ప్రజలను మరోసారి కె.సి.ఆర్. మోసం చేసేందుకు తగిన కుట్ర పన్నుతున్నారని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లోకి నెట్టివేసి,అడ్డగోలుగా కె.సి.ఆర్. కుటుంబం ప్రజా ధనాన్ని దోచుకుని,విదేశాల్లో,విదేశీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టినందున,కల్వకుంట్ల కుటుంబంమీద సి.బి.ఐ. విచారణ జరిపి,వారివద్దనుంచి లక్షలాది కోట్ల ప్రజా ధనాన్ని రాబట్టేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు నూతన కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం ఉమ్మడి 10 జిల్లాల రాష్ట్రాన్ని కేవలం 9ఏళ్ళన్నర కాలంలోనే రాష్ట్రాన్ని సుమారు 6లక్షల కోట్ల మేరకు అప్పులపాలు చేసిన ఘనత దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు చేయలేని అప్పులు,స్కామ్‌లకు,అవినీతికి,లంచగొండి తనానికి పాల్పడిన ఘనత కేవలం కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందని, వీరి పేర్లను గిన్నిస్ బుక్‌లో నమోదు చేయాలని ఆమె ఏద్దేవా చేశారు. గత 9ఏళ్ళపాటు కల్వకుంట్ల కుటుంబ దర్జాగా ప్రజాధనంతో రాజభోగాలను అనుభవించి,ప్రజా ధనాన్ని సర్వ నాశనం చేసిన ఘనతకూడ మాజీ సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందని ఆమె విమర్శించారు.

## జూబ్లీహిల్స్ డివిజన్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో జూబ్లీ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ ఆద్వర్యం లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, కంటెస్టెడ్ ఎంఎల్ఏ విజయ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమం లో జూబ్లీ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన షురూ

### -ఆరు గ్యారెంటీలలో రెండు అమలు -బస్సు ప్రయాణం ఫ్రీతో ఆనంద పరవశంలో మహిళలు -ప్రభుత్వ దూకుడుకు విపక్షాల కుదేలు



కర్మంఘాట్ ,మేజర్ న్యూస్: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత ప్రజాపాలన ప్రారంభమైందని హస్తినావురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసిన 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ నైతిక విలువలతో పాటు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడా నికి నిదర్శనం అన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా బస్సులో ప్రయాణం ఫ్రీ గా చేసే వెసలు బాటును కల్పించారు. పథకం ప్రకటనతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిరు ఉద్యోగం చేసే సగటు మహిళకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే పథకాలు ప్రతి ఒక్కరి దరికి చేరవేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచుతూ నేడు రెండో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అందించారు. దశాబ్ది కాలంగా పేదలు వైద్యం చేయించుకునే స్థోమత లేక కార్పొరేట్ వైద్యం చేయించుకునే సోమత లేక అరకొర వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించలేక ఎంతోమంది మృాఎత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేయబోతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి పాలన ప్రజలకు చేరువ చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. అధికార పార్టీ దూకుడు చేసి విపక్షాలు కుదేలవుతున్నాయని ఎద్దేవ చేశారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలన్నీటిని పేదలకు చేరిపోయే విధంగా అమలు చేస్తుందని అన్నారు.

### సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దర్బార్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఏ.ఐ.సి.సి.అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన దర్బార్ మైసమ్మ దేవాలయంలో కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాకు అధ్యక్షులు కురకుల కృష్ణ, బి బ్లాకు అధ్యక్షులు చంటి బాబు,గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రశేఖర్,ముంగి రఘుపాల్‌రెడ్డి, వినోద్‌సింగ్, గిరి,అబ్దుల్ హమీద్,రాంకుమార్,గజేరే కిషన్,హబీబ్,వనజా,గోవర్ధన్‌రెడ్డి, సియాజ్ గిరిజా సుజాత పప్పి,హమీద్,హబీబ్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఆయు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా కేక్‌కను కట్ చేసి,అందరికి కేక్‌ను తినిపించారు.

### అఘోరి గురు రాజాస్వామిజీని సత్కరించిన బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని శనివారం అఘోరి గురు రాజాస్వామిజీ సందర్శించారు. ఈ సందర్భంగా సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం రాజాస్వామిజీ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సనాతన్ ధర్మ నుంచి నందకిశోర్ అగర్వాల్,మనోజ్,ప్రియజీ,రగు,సంపత్ ముదిరాజ్, కరణ్ వోరా, నరేష్,పరమేశ్వర్,విజయ్‌లుకూడ పాల్గొన్నారు.

## జిట్ట సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆద్వర్యలో జన్మదిన వేడుకలు బాలాజీ నగర్, కూకట్పల్లి బస్టాప్ లో భగత్ సింగ్ విగ్రహం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సునీల్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడెవు నాగరాజు, రాహుల్ సింగ్, శ్రీకాంత్ , యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**IN THE COURT OF THE XXIV TH ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
A.S.NO: 9 / 2023
Against
O.S.No: 211 / 2020
Between:
Smt. Aila Hemalatha & Another ...Appellants/Plaintiffs
AND
The Tahsildar Asif Nagar Mandal, Hyderabad & Others ...Respondents/Defendants 1 to 4
NOTICE FOR SERVICE BY PUBLICATION
Under Order V Rule 20 (IA) C.P.C.
To
Whomsoever it may concern
... 4th Respondent/4th Defendant
Take Notice that the Plaintiffs/Appellants herein have preferred the aforesaid Appeal being aggrieved against the dismissal of impugned Decree and Judgment in O.S.No:211/2020 dated 27-09-2022 passed by Hon'ble IX th Junior Civil Judge, City Civil Court : Hyderabad dismissing the said Suit filed for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of Deceased Late Aila Bhagwan to direct the Respondents 2 & 3 Banks herein Bank of India, & Canara Bank , Vasavi Nagar Branch & Cantonment Branch, Secunderabad to release the Deposits lying to the Plaintiffs/Appellants . You the above mentioned Defendant No:4/ Respondent No:4 are called upon to appear in person or represented by your Advocate on or before 8-01-2024 at 10-30 A.M. to answer the same failing which the Appeal will be heard and decided in your absence Ex-Parte.
// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **C. Ram Prasad**
Advocate for Appellants
7-1-27/A Suvasini Apartments Flat No:23, 3rd floor, Lal Bunglow, Ameerpet, Hyderabad-500016
Cell No: 9391136819

## బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్

### సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేపిహెచ్ బి టెంపుల్ బస్ స్టాండ్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, వుప్పు రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుమారు 1000 మంది ఆడపడుచులకు చీరలను పంపిణి చేశారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, రానున్న రోజుల్లో తెలంగాణ ను బంగారు తెలంగాణ చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెడతాడని అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి నియోజకవర్గంకి బండి రమేష్ లాంటి అభ్యర్థి దొరకడం ఎంతో సంతోషమని అన్నారు. అనంతరం కూకట్ పల్లి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి బండి రమేష్ మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని పేదలకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా బంగారు తెలంగాణ సాధించుకోవాలని అనుకున్నాము గడిల పాలన ముగిసి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన ప్రజాపాలన సాగించబోతున్నాం అని అన్నారు. పేద ప్రజలకు ఏవైతే ఆరు గ్యారెంటీలు ప్రకటించామో అందులో రెండు గ్యారెంటీలు ఈ రోజు నుండి అమలు అవుతున్నాయని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మిగిలిన గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ను బంగారు తెలంగాణ గా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బి సంజీవరావు శేరి సతీష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో అరవింద్ రెడ్డి, కర్ణాకర్ నాయుడు, గాలి బాలాజీ, రాజేష్ గౌడ్, ప్రవీణ్, అప్పారావు, రంగా స్వామి, ర్మ్మ, మనీ, గోపాల్ రెడ్డి, రఘు, తూము వేణు, శేఖర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు తెలంగాణ ప్రజలకు పండుగ రోజు : కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్

### వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఈరోజు తెలంగాణ ప్రజలకు ఓ పండుగ రోజు అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ గల రిక్షా పుల్లర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ భాషిపాక నాగమణి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసి మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, మహేష్ గౌడ్, చిరుమర్తి రాజు, ఏకాంత్ గౌడ్, యాదగిరి యాదవ్, రమేష్, పరుశురాములు, భాస్కర్, ముకయ్య, డీజే రాజు, దుర్గ, దండే శ్రీనివాస్, సందీప్, వెంకటస్వామి సాగర్, శిరీష, రాఘవులు, డాన్ వెంకట్, శ్రీను,ఉపేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా మనకు అందించిన తల్లి సోనియా గాంధీకి రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బస్టాప్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర సోనియమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణసంచా కాలుస్తూ సంబరాలు చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరపటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ తల్లికి రాష్ట్ర ప్రజలందరూ చాలా రుణపడి ఉన్నారని, అందుకే ఈ సారి కాంగ్రెస్స్ కు పట్టం కట్టారని తెలిపారు. సోనియా గాంధీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరిపుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, వంశీ, అనంతయ్య, కెఎస్ఆర్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సోనియమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కె.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్ అన్నారు. శనివారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు, సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అని అన్నారు. గత పాలకులు అనుభవించిన పదవులు సోనియా గాంధీ దయవలెనన్నారు. ఈ దేశానికి మరింత సేవ చేయడానికి, సోనియా గాంధీకి, ఆయురారోగ్యాలు, శక్తిని, యుక్తిని, ప్రసా దించాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాబక్ష, బిజిలి కృాఎష్ణ, గరిగే రమేష్, మహమ్మద్ పాషా, బాబుమియా, మహమ్మద్ ఖాన్, గౌస్, జాకీర్, నారాయణ, మాద రమేష్, మహమ్మద్ రషీద్, అచ్చి బాబు, శరభయ్య, బేకు దశరథ్, బిజిలి శంకర్, లక్ష్మణ్, జంగయ్య గౌడ్, అప్పలనాయుడు, భూమ య్య, బుచ్చిరెడ్డి, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉలిపి వెంక టేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బలవంత్ రెడ్డి, పోతరాజు రాజేందర్ కుమార్, రాజ్ ఠాకూర్, కన్నా, మధు, మొయినుద్దీన్, సంజు, ఇర్ఫాన్, శాంత, భాగ్య, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తొలి అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రొటెం స్పీకర్ గా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వ్యవహరించారు ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఇతర మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు అక్షర క్రమంలో ప్రమాణం చేశారు. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించిన గాంధీ శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యే గా ప్రమాణం చేశారు.



శనివారం అసెంబ్లీలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .
**కర్మ న్ ఘాట్ ,మేజర్ న్యూస్**

## కన్యకా పరమేశ్వరి శివాలయంలో కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమం

కా|ప్రా,మేజర్‌న్యూస్ : వీరశైవం సమాజం ఆధ్వర్యంలో వీరశైవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించే కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమాన్ని, ఆదివారం 10 డిసెంబర్ 2023 రోజున, కుషాయిగూడ, వాసవి శివ నగర్ లోని కన్యకా పరమేశ్వరి శివాలయంలో నిర్వహిస్తున్నామని సభ్యులు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. . ఉదయం 10 గంటల కు శివాభిషేకం, అర్చన,శివశ్రీ మాంతయ్య స్వామి వారి ప్రవచనం, అతిథుల సన్మానం, భోజన కార్యక్రమం, సాంస్కృాఎతిక కార్యక్రమాలు, కావున మీరు సపరివారంగా కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.



బండారు దత్తాత్రేయ హర్యానా గవర్నర్ పర్వత రోహకుడు యశ్వంత్ ను సత్కరించాడు.
**/ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# తెలంగాణాలో కులగణనపై క్యాబినెట్ తీర్మానం చేయాలి

- ప్రగతి భవన్‌ను జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా మార్చడాన్ని స్వాగతిస్తున్నాం
- బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఏర్పడిన నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శనివారం బాగ్ లింగంపల్లి లోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు..తెలంగాణ ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మార్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.బీసీలకు గత ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు.. బీసీల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్ను ఏర్పాటు చేయాల్సిందిగా బీసీ రాజ్యాధికార సమితి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. తెలంగాణాలో కులగణనను నిర్వహించడానికి క్యాబినెట్ తీర్మానం చేసి బీహార్ వలే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు తద్వారా రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల అవకాశాలను 42 శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీని అమలు పరచడానికి అనుకూలత ఏర్పడుతుందన్నారు.. బీసీ ఫెడరేషన్లు కార్పొరేషన్లకు పాలకమండలి లను ఏర్పాటు చేసి బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.. 9 ఏళ్లుగా నిర్వహణకు నోచుకోని చేతివృత్తుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కోరారు.. అసెంబ్లీ లో బీసీల ప్రాతినిధ్యం అరకొరగా ఉన్న నేపథ్యంలో బీసీలకు నామినేటెడ్ పదవులు కేటాయించి బీసీల రాజకీయ అవకాశాలను పెంపొందించాలని దాసు సురేష్ కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ఏకీకరణ చేసే విషయంలో కాంగ్రెస్ విజయం సాధించిందనీ , గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంలో బీసీ రాజ్యాధికార సమితి ముందున్నదననీ తెలిపారు.. గతంలో తాము చేసిన ప్రజా పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నదనీ , కాంగ్రెస్ హయాంలో కొనసాగే ప్రభుత్వంలో బీసీల ఆకాంక్షలు నెరవేరేలా పాలసీల రూపకల్పనకు సంపూర్ణంగా సహకరిస్తామని దాసు సురేష్ తెలిపారు.. చేతివృత్తి ,కులవృత్తిదారులకు,శ్రామిక జీవులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.ప్రతి కొత్త జిల్లాలో బీసీ సాధికారత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికా సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న,బీసీ సీనియర్ నాయకురాలు మట్ట జయంతి ,వర్కింగ్ ప్రెసిడెంట్ పారసాని దుర్గేష్, మహిళా సెక్రటరీ శ్రీలత, కేంద్ర కమిటీ సభ్యులు బండారు బైద్యనాథ్, సీనియర్ మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పంగ నర్సింహులు యాదవ్,కోషిగ అనికేత్ ,కామిశెట్టి కృష్ణ , దాసు బలరాం, ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వస్త్రాలకు వేదిక ఇండియన్ సిల్క్ గ్యాలరీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియన్ సిల్క్ గ్యాలరీ నాణ్యమైన వస్త్రాలను వేదికని, ఇక్కడి సిల్క్, కాటన్ చీరలు చాలా ప్రత్యేకమైనవని తెలంగాణా పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారిణి శైలజా రామయ్యార్ అన్నారు. శనివారం సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చీరలంటే అమితమైన ప్రేమ అని, కానీ నాణ్యమైనవి నేటి కాలంలో అరుదని, కానీ ఇక్కడ చాలా ప్రత్యేకమైన చీరలు లభిస్తాయన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80స్టాల్స్ లో ఏర్పాటుచేశామని నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు తెలిపారు. చెందేరి, ఇక్కత్, బెనారస్, కొలకతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 14వరకూ ఈ ఎగ్జిబిషన్ ఉదయం 10 నుండి రాత్రి 9 వరకూ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## జూబ్లీహిల్స్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో అవగాహన ప్రోగ్రాం



హైదరాబాద్, మేజర్ న్యూస్: సమాజంలో నెలకొన్న పరిస్థితులపై, జరుగుతున్న అన్యాయాలు, నేరాలు పట్ల అప్రమత్తంగా ఏ విధంగా మసులుకోవాలనే అవగాహన ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో శనివారం జూబ్లీహిల్స్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ నిరోష మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత గా ఏ విధంగా మెలగాలి, అన్యాయాలు , అక్రమాలను ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలని సీఐ తమ సిబ్బందికి ఆదేశించారు.అందులో భాగంగానే కానిస్టేబుల్ బాలరాజు, మహిళా కానిస్టేబుల్ లు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఒక సమస్య ఎదురైనప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలి, ఒకవేళ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాల్సి వస్తే ఏ విధంగా సంప్రదించాలి, ఎలా ఫిర్యాదు చేయాలి అనే దానిపై అవగాహన కల్పించారు.సమాజంలో ఎదురయ్యే సవాళ్ళను ధైర్యంగా ఎలా ప్రతిఘటించాలి, ఎలా మేల్కొనాలి , పెద్దలను ఎలా గౌరవించాలి, ఆపదలో ఉన్నవారికి ఏ విధంగా సహాయపడాలి, అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా మహిళలు ధైర్యంగా ఎలా ఉండాలో, సవాళ్ళను ఏ విధంగా ఎదుర్కోవాలి అనేదానిపై వివరించారు.సమస్య వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలంటే భయపడకుండా, పోలీసులను ఫ్రెండ్లీ పోలీసులు గా గుర్తించి ధైర్యంగా స్టేషన్ లో ఫిర్యాదు ఏ విధంగా చెయ్యాలి, ఏ కేసులు ఎలా ఉంటాయి అనే దానిపై విద్యార్థులకు సవివరంగా వివరించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ నిరోషా మాట్లాడుతూ విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత,అప్రమత్తంగా ఎలా ఉండాలో అనే అంశాలపై అవగాహన కల్పించి, ఎంతో చక్కగా వివరించినందులకు మాదాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ, స్టేషన్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షేక్‌పేటలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సోనియా గాంధీ జన్మదిన వేడుకలను షేక్పేట నాలా దగ్గర డివిజన్ అధ్యక్షురాలు డి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ప్రీతి ఆద్వర్యం లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి: మహ్మద్ అజారుద్దీన్ కుమారుడు మహ్మద్ అసద్ హాజరయ్యారు. కార్యక్రమం లో రమేష్, జ్యోతి, సోనీ, జయ్యమ్మ, గీతమ్మ, సి రాజు, సి నర్సింగ్ రావు, నారంరెడ్డి, హనుమంతు, నవీన్, జీవన్, చిన్నా, ఆఫ్రోజ్, మక్బూల్, నాజం, ఒమర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత జయంతి మహోత్సవం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 19వ తేదీన ఉదయం 9 గంటల నుంచి టిటిడి కళ్యాణ మండపం బాలాజీ భవన్ హిమాయత్ నగర్ నందు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో చతుర్వేదల సత్యనారాయణ పేర్కొన్నారు. ఏడు తరగతులు ఒక విభాగంగా ఎనిమిది ,తొమ్మిది తరగతులు ఒక విభాగంగా మూడవ అధ్యాయం కర్మయోగంలోని నుంచి 30 శ్లోకాలలో పోటీలు జరుపబడును అన్నారు. 18 సంవత్సరాల లోపు వారు ఒక విభాగముగా, 18 సంవత్సరములు పైబడిన వారు ఒక విభాగముగా సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు పోటీలు నిర్వహించబడునని కనుక ఆసక్తి కలిగిన అందరూ పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కావాల్సిందిగా ఈవో విజ్ఞప్తి చేశారు.



మదిలో వీణలు మ్రోగే – కవితల పుస్తకం రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు.మన బతుకమ్మ పాటలు/శత పుష్పాలు 3పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.కవి పొట్లూరి హరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంస్కృతి పరి రక్షణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ చింతపట్ల వెంకట రమణా చారి (కవి)అధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది

# వ్యూహ కర్త సతీష్ అరోరా గ్రేట్



కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: కూకట్పల్లి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి గెలుపొందడంలో కూకట్పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ కోఆర్డినేటర్, వ్యూహకర్త సతీష్ అరోరా వ్యూహం గ్రేట్ అని సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిడు గోపాల్ చౌదరి తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 70 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలవడంలో కీలకమైన పాత్ర పోషించి, టిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య సమన్వయం చేసి కార్యకర్తల్లో నాయకుల్లో ఆత్మస్థైర్యం నిలిపిన కూకట్పల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కు ధన్యవాదములు తెలిపారు. తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి,

# ప్రభుత్వాలు అవినీతిని నిర్మూలించే దిశగా పనిచేయాలి

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో 2కె వాక్



హైదరాబాద్, మేజర్ న్యూస్; సమాజంలో అవినీతి రహిత సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ గత పదమూడు సంవత్సరాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో వినూత్న కార్యక్రమాలను చేస్తోంది. సమాచారహక్కు చట్టాన్ని ఆయుధంగా చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను సరియైన లబ్దిదారులకు అందుతున్నాయో, లేదా అని పరిశీలిస్తూ, పథకాలకు మంజూరవుతున్న నిధులు, ఖర్చుల వివరాలను సమాచారహక్కు చట్టం ద్వారా ప్రశ్నిస్తూ ప్రజల ముందు పెడుతోంది. గ్రామీణ యువకులు, వివిధ కళాశాలలోని యువతీ, యువకులకు సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ సమస్యను ఏలా పరిష్కరించుకొవాలో వివరిస్తోంది. అవినీతిని ప్రశ్నించడమే కాకుండా మంచి సమాజం కోసం నీతిగా, నిజాయితీగా పనిచేసే వ్యక్తుల అవసరం చాలా ముఖ్యమని భావించి దేశంలో వినూత్నంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసిన, పనిచేస్తున్న వ్యక్తులను సత్కరించి నేటి తరానికి పరిచయం చేస్తుంది. నిజాయితీగా పనిచేసిన ఎమ్మెల్యేలు, నిజాయితీగా గ్రామాల అభివృాఎద్ధి కోసం పనిచేసిన సర్పంచులు, నిజాయితీగా పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, వ్యవసాయానికి భరోసాగా నిలిచే అన్నదాతలను ప్రతి సంవత్సరం ఎంపిక చేసి సత్కరిస్తున్నారు. వాటితో పాటు అవినీతి ప్రభావం ఏఏ శాఖల్లో ఏలా ఉందని ప్రజల్లో అభిప్రాయం సేకరించి బహిరంగపర్చుతుంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా డిసెంబర్ 9ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కెబీఆర్ పార్కులో అవినీతి నిర్మూలిద్దామని, అవినీతికి వ్యతిరేకంగా నడక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ తెలంగాణ రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ డా. వర్రె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి జెండా ఊపి ప్రారంభించారు. మాజీ ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని, దేశాన్నే కదా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య అవినీతి. అవినీతిని నిర్మూలించాలనే అంశంతో ఐక్యరాజ్యసమితిలో 2003 సంవత్సరంలో ప్రపంచం లోని అన్ని దేశాలు చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఆ చర్చల్లో భాగంగానే డిశెంబర్ 9 ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో టీఎస్పీఎస్సీలో జరిగినటువంటి కొన్ని తప్పిదాలు ఈ రోజు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వాన్ని మార్చాయి. యువత భాగస్వామ్యం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థలు మరింతగా కృాఎషి చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో నూతన బాధ్యతలు చేపట్టిన కొత్త ప్రభుత్వం ప్రజలకు ఆలోచనలకు అనుగుణంగా అవినీతి రహిత సమాజాన్ని అందించే దిశగా కృాఎషి చేయాలి. సమాచారహక్కు చట్టంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ఈ రోజు విచ్చలవిడిగా పెరిగిపోతున్న అవినీతికి ప్రధానకారణం రాజకీయ వ్యవస్థనే. రాజకీయనాయకులు తన పదవీ ప్రమాణస్వీకారంలో ధర్మం గురించి, న్యాయం గురించి మాట్లాడుతాం. కాని ఆచరణలో లోపాలు ఎక్కువ ఉంటాయి. స్వతంత్ర్యం వచ్చి 70ఏళ్లు ఐనా కూడా దేశంలో కాని, రాష్ట్రంలో కాని ఇంకా ఒకరికొకరు తిట్టుకుంటున్నాం. దేశంలో ఉన్న అధికారపక్షం, ప్రతి పక్షం ఒకరికొకరు కలువుకొని పోయి, ప్రజల అభివృాఎద్ధికి అవసరమయ్యే శాసనాలు చేయాలి. ప్రజలతో నిత్యం కలుస్తూ వారి సమస్యలను పరిష్కరించినప్పుడే మంచి సమాజం ఏర్పడుతోంది.

# అనాధలకు అన్నదానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్:శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా స్ఫూర్తి అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కార్తీక మాసం లో తప్పక అన్నదానం చేస్తామని సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి అన్నారు. అన్నదానం నాట్యాగురు రమ వాణి సహకారంతో చేశామని అన్నారు.పిల్లల ఆకలి తీర్చటంలో ఎంతో సంతోషం ఉందని.తాము ఎక్కువగా అన్నదాన కార్య క్రమాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హైమవతి,,సుమ బాల,దిలీప్ కుమార్ తమ్రపర్ని ఉపాధ్యాయు రాలు పాల్గొన్నారు.

## ఉచిత బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్



ఎల్బీనగర్,మేజర్న్యూస్:. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల్లో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంఈ రోజు మహిళాలకు ఉచిత బస్సును ప్రారంభించిన దిల్సుక్ నగర్ డిపో మేనేజర్ ్రా.హరి మరియు సోషల్ వెల్ఫేర్ క్రిష్ణ ప్రభ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6గ్యారంటీల్లో మొదటగా ఆర్టీసీ నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు

# శ్రీ సాయి సరస్వతి విద్యా విద్యానికేతన్ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

## ఆసక్తిని, ఉత్సుకతను రేకెత్తిస్తూ అంచనాలకు మించి విజయవంతంగా మారిన వైనం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృాఎష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ మేనేజింగ్ కమిటీ డాక్టర్ జయంతి వెంకట్రామన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి ప్రదర్శనను వీక్షించారు. ఈ విజ్ఞాన శాస్త్ర పరిశోధన వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీయగలిగారు. విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ ప్రదర్శనకు విచ్చేసిన తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు.



శ్రీకృాష్ణ నగర్ శ్రీ సాయి సరస్వతి విద్యా విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన లో వాటర్ సైకిల్ ప్రాజెక్ట్ చేసిన హర్షిని, మన్నా. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన గౌడ ఐక్య సాధన సమితి నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ను కూకట్ పల్లిలోని తన నివాసంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ నేతృాఎత్వంలో రాష్ట్ర నాయకులు శనివారం కలిశారు. ప్రజా నేతలను ప్రజా ప్రతినిధిగా నిలువుకోలేకపోవడం సమాజానికి తీరని లోటుగా కనిపిస్తుందని అంబాల నారాయణ గౌడ్ అభి వర్ణించారు. మంత్రిగా గౌడ జాతికి అభివృాఎద్ధికి , సంక్షేమానికి శక్తి వంచన లేకుండా చేసిన కృాఎషి చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ఓటమికి లొంగిపోని, విజయానికి పొంగిపోని నేతగా తెలంగాణ ఉద్యమంలో తామంతా శ్రీనివాస్ గౌడ్ ను చూశామని అన్నారు. తెలంగాణ సాధనలో ఉద్యోగులను ఏకతాటిపై నడిపిన మాజీ మంత్రికి ప్రజలు తప్పకుండా తిరిగి పట్టం కడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ అధ్యక్షులు బొబ్బూరి బిక్షపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి వున్నం నారాయణ గౌడ్, రాష్ట్ర ముఖ్యనాయకుడు వులి శివకుమార్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు పచ్చిమడ్ల మానస గౌడ్, బుర్ర దేవేందర్ గౌడ్, అధికార ప్రతినిదులు కొప్పుల రవీందర్ గౌడ్ , భైరవని సదానందం గౌడ్, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి రంగ కవిత గౌడ్ , రాము గౌడ్ ,దండు రవి గౌడ్, రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మిద్దెల



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని , ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా గాంధీభవనకు విచ్చేసిన అనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాలాల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ మరియు సేవాదళ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

## సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరై అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృాషి చేస్తుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందంటే అది సోనియా గాంధీ పెట్టిన బిక్ష అని వివరించారు. బడుగు బలహీన వర్గాలను దృాష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీలను సోనియా గాంధీ ప్రవేశ పెట్టిందన్నారు. నేడు ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృాషి చేస్తున్నారని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో గల్లీ గల్లీకి తెలంగాణ రాష్ట్ర ధాత తల్లి సోనియాగాంధీ కీ కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మూసాపేట్ డివిజన్ లో బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కేక్ కట్ చేసి ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బాలాజీ నగర్, బాలానగర్, మూసాపేట్, కూకట్ పల్లి, రాజీవ్ గాంధీ నగర్, పతేనగర్, అల్లాపూర్, ఓల్డ్ బోయినపల్లి కాలనీ లలో డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యకరములో నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరం గం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వ రావు, లక్ష్మణ్, టీపీసీసీ కార్యదర్శి నేతి శ్యామ్ సుంధర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, పుష్పరెడ్డి, ర్ష్మే, కృాఎష్ణ వేణి, గోపాల్ రెడ్డీ, ప్రతాప్ రెడ్డీ, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రాజపుత్, మధు, మల్లికార్జున యాదవ్, నర్సింహా యాదవ్, రమేష్ ముద్దిరాజ్, రమేష్ , సత్యానారాయణ, రాజశేఖర్ రెడ్డీ, అబ్దుల్ , కిషోర్, సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర శాసనసభలో శనివారం కూకట్ పల్లి నియోజ కవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఆయన తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. దైవసాక్షిగా ప్రమాణం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృాఎందావన్ కాలనీకి చెందిన కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని , నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి , కేటీఆర్కి, మన పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులలకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను గాంధీ తెలియచేసారు.మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాషి చేస్తానని అన్నారు .

# మాతృత్వపు మధురిమలు మరువలేనివి : సినీ నటి స్నేహ

## హెూటల్ గ్రాండ్ కాకతీయలో ఉత్సాహంగా సాగిన ఫెర్టీ 9 బేబీ మీట్



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : మాతృాఎత్వపు మధురిమలు మరువలేనివని ప్రముఖ సినీ నటి స్నేహ అన్నారు. సంతాన సాఫల్య చికిత్స ద్వారా పిల్లలు కన్న తల్లిదండ్రులతో శనివారం హైదరాబాద్ హోటల్ గ్రాండ్ కాకతీయలో లో బేబీ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సినీ నటి స్నేహ మాట్లాడుతూ సంతానం కోసం ఎదురుచూసే మహిళలకు ఫెర్టీ 9 విశిష్టమైన సేవలు అందిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి. జ్యోతి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఫెర్టీ9 నుండి మీకు కొన్ని ఉత్తేజకరమైన వార్తలను అందించడం ఆనందంగా ఉందన్నారు. సంతానోత్పత్తి, పునరుత్పత్తి ఆరోగ్యానికి అంకితమైన క్లినిక్గా, పేరెంట్హుడ్ వైపు ప్రయాణం ఆనందదాయకంగా, సవాలుగా ఉంటుందని అర్థం చేసుకున్నామన్నారు. ఫెర్టీ9 గత 10 సంవత్సరాలుగా బహుళ జంటల పేరెంట్హుడ్లో చురుకుగా ఉంది. ప్రతి ప్రయాణం ప్రత్యేకమైనది. ఈ ఈవెంట్ తల్లిదండ్రులు, త్వరలో కాబోయే తల్లిదండ్రులు ఒకచోట చేరడానికి, వారి అనుభవాలను పంచుకోవడానికి సహాయక నెట్వర్క్ను రూపొందించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. సంతానోత్పత్తి కమ్యూనిటీని రక్షించడానికి, ప్రతి క్లినిక్ ల్యాబ్ల యొక్క అత్యంత నాణ్యతను కలిగి ఉండాలన్నారు. ఫెర్టీ9 లోని ల్యాబ్లలో సిస్టమ్లను ప్రవేశపెట్టడం ద్వారా ఏపీ, తెలంగాణ ఈ సిస్టమ్ 247 ల్యాబ్లను పర్యవేక్షించడంలో సహాయపడుతుంది. ఏదైనా లోపం సంభవించినట్లయితే బృాఎందానికి తెలియజేస్తుంది. ఇది మీ స్తంభింపచేసిన పిండాల భద్రతను నిర్ధారిస్తుంది. చికిత్స యొక్క విజయవంతమైన రేటును భారీగా మెరుగుపరుస్తుందన్నారు. ఉత్తమ సేవలను అందించడానికి మాత్రమే పరిమితం కాకుండా మా రోగులు, మార్గదర్శకత్వం కోసం చూస్తున్న ప్రతి వ్యక్తి గురించి కూడా మేము చాలా శ్రద్ధ వహిస్తాం. మా అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత సంప్రదిం పులను ఉచితంగా అందిస్తాం. ఉచిత అల్ట్రాసౌండ్ స్కాన్, అండాశయ నిల్వ యొక్క కీలక సూచిక. మీ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఈ పరీక్ష అమూల్యమైనది. పురుషుల వంధ్యత్వ పరీక్ష కోసం కాంప్లిమెంటరీ వీర్య విశ్లేషణను అందిస్తున్నాం. ఫెర్టీ9 వద్ద, మీ సంతానోత్పత్తి ప్రయాణంలో ప్రతి అడుగు ప్రాముఖ్యతను మేము అర్థం చేసుకున్నాం. మేము కేవలం వైద్య నైపుణ్యాన్ని అందించడమే కాకుండా ప్రోత్సాహాన్ని పొందగల సహాయక వాతావరణాన్ని కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నాం. మంచి ఆరోగ్యం, తల్లిదండ్రుల కోసం మీ ప్రయాణంలో ప్రతి మైలురాయిలో మేము మీతో కలిసి ఉంటామన్నారు.



బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లిలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# భూపేష్ గుప్తా నగర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఆత్మ బలిదానాలకు చలించి అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని, నేటికీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఆమె రుణం తీర్చుకున్నారని మాజీ మల్కాజిగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ బీన్ జహంగీర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన స్తంభించిందని, డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రాని అరాచక పాల నుండి విముక్తి చేసే విధంగా ఫలితాలను ఇచ్చారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలుఆశించే విధంగా సుపరి పాలన అందించడం ఖాయమని అభిప్రాయం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో సోనియమ్మ పుట్టినరోజు సందర్భంగా శనివారం రెండు పథకాలను తెలంగాణ ప్రజలకు అందించడం శుభపరిణామం అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు సీట్లను పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ హకీం ,మమ్మద్ అలీ అక్బర్ ,మహమ్మద్ షబాజ్ ,నవాజ్ , సోయబ్,నయీామ్ తదితరులు పాల్గొన్నారు



చేనేత వర్గాల చైతన్య వేదిక ప్రెసిడెంట్ చిక్కా దేవదాస్ సీఎం రేవంత్ రెడ్డి కి ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. చే నేత కు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు.చేనేతల జీవితాల్లో వెలుగులు నిండేలా సీఎం శ్రద్ధ తీసుకోవాలని కోరారు
**ముషీరాబాద్,, మేజర్ న్యూస్ :**

# సోనియా గాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- టీపీసీసీ అధికార ప్రతినిధి**
**డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చెప్పింది చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారంటీలను అమలుపరచామని- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గంలో బాలాజీనగర్, కూకట్పల్లి, మూసాపేట్, బాలానగర్, ఓల్డ్ బోయిన్ పల్లి, ఫతేనగర్ డివిజన్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ , టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, పిసిసి కార్యదర్శి దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డిలు హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సోనియా గాంధీ 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి ఆమె పుట్టిన రోజున రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అని తెలిపారు. త్యాగానికి మారు పేరు ప్రేమ కోసం అన్ని వదిలి పెట్టుకున్న మహిళ, పేదవాడు మూడుపూటలా భోజనం చేయాలని వందరోజుల పని తీసుకొచ్చిన తల్లి అని తెలిపారు. ప్రశ్నించే తత్వం బతికి ఉండాలని సమాచార హక్కు చట్టం ఇచ్చిన గొప్ప నాయకురాలు, ఆమె యొక్క త్యాగం, ఆమె యొక్క సేవలు మరిచిపోలేమని గుర్తు చేసారు. మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత దిశగా తొలి అడుగు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పల్లెటూళ్ల నుండి సమీప పట్టణాలకు, నగరాలకు చదువుకోవడానికి వచ్చే ఆడపిల్లల సంఖ్య పెరుగుతున్నదని అన్నారు. చేయూత పథకం ద్వారా ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు రాజీవ్ ఆరోగ్య శ్రీ ఛ10 లక్షల వైద్య సాయంపేద ప్రజలకు చేయూతగా ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పి.నాగి రెడ్డి, తుము వేణు, డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, సత్యనారాయణగౌడ్, మధుగౌడ్, మల్లికార్జున్ యాదవ్, కుక్కల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, బంధిగా బాల నరసింహ, మహిళా నాయకురాళ్లు కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 8వ డివిజన్‌లోని సంతోష్‌నగర్‌లో సాధారణ నిధులు రూ. 5 లక్షలు వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జవహర్‌నగర్‌లో మౌలికసదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. 8వ డివిజన్‌లోని ప్రతి బస్తీలో సమస్యలను పరిష్కరిస్తు, అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో నియోజకవర్గంలోనే జవహర్‌నగర్‌ను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తయారుచేస్తామన్నారు. అనంతరం కాలనీ వాసులు డిప్యూటి మేయర్‌కు శాలువ కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, స్వామి, చందర్‌రావు, వెంకటేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో మియపూర్ డివిజన్ పరిధి లోని న్యూ కాలనీలో సాంబ శివరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు ,చందానగర్ డివిజన్ పరిధి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో, గాంధీ విగ్రహం నందు యూత్ కాంగ్రెస్ నాయకులు .రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో,వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు ,కూకట్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్,పాపి రెడ్డి కాలనీ,ఆస్బెస్టాస్ కాలనీ,అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగరలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కేకే కట్ చేశారు,కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ దవాఖానలో పండ్ల పంపిణీ,మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్ మరియు హైటెక్ సిటీ నందు కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలువుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు.సోనియా గాంధీ పుట్టినరోజున రెండు గ్యారంటీలు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని స్వాగతిస్తున్నాం

**-అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసి అధికారం చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ తెలిపింది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ అధ్యక్షులు రాజేశం, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో విశ్వకర్మీయుల స్థితి అత్యంత దారుణమైన స్థితిలోకి నేట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్, మారోజు వీరన్న లతోపాటు తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలే బలంగా పెట్టిన కాసోజు శ్రీకాంతాచారి వంటి ఎందరో త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో విశ్వకర్మలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. విశ్వకర్మల ఆత్మ భవన నిర్మాణానికి ఉప్పల్ బగాయత్ లో స్థలం కేటాయించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి భవనాన్ని నిర్మించడంలో విఫలమవడంతో పాటు విశ్వకర్మల అభివృాఎద్ధికి రెండు వందల కోట్లు కేటాయిస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వకర్మల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృాఎషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు విశ్వకర్మల పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ఉపాధ్యక్షులు రాముల వేణుగోపాల చారి, వీరాచారి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## సోనియా త్యాగంతోనే తెలంగాణ వచ్చింది

**కోలన్ హన్మంత్ రెడ్డి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సోనియా త్యాగంతోనే తెలంగాణ వచ్చిందనికాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ కల సాకారం చేసిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కెక్ కటింగ్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవార్డుల పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోని క్లాసిక్స్ గార్డెన్ లో డిసెంబర్ 16, 17 తారేఖులలో జరిగే సైమా ఎక్స్పో లైఫ్ స్టైల్ ప్రొడక్ట్స్ బ్యూటీ ప్రొడక్ట్స్ ఎక్స్పో,తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ మరియు సౌత్ ఇండియా ఇన్ఫ్లుయెన్సర్ మరియు బ్లాగర్స్ , యూట్యూబ్ , ఇన్స్టా గ్రమ్ ఇన్ఫ్లుయెన్స్ అవార్డ్స మరియు ప్రత్యేకం గా డాగ్ , పెట్ షో లకు సంబంధించిన పోస్టర్ నీ సైమా డైరెక్టర్ మోక్ష ఆధ్వర్యం లో ముఖ్య అతిథులుగా సుధా జైన్, సుశీల బొకడియ, దుర్గ వెంకటేష్ ,ప్రతిమ రాజ్ మరియు అనిత హరి సంజన , ప్రత్యూష, శ్రీకాంత్, అజీమ్, జయరామ్ లు ఆవిష్కరించారు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- గంజి శ్రీనివాస్ నేత టీపీసీసీ వీవర్స్ సెల్ ప్రధాన కార్యదర్శి
- గంజి శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో నిర్వహణ
- ముఖ్యఅతిథిగా శేరి లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎసిసి అధినేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాల్గొని కేక్ కట్ చేశారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్య దినం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన కుటుంబం అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ఆరంభంలోనే మహాలక్ష్మి ఉచిత బస్ ప్రయాణించుటకు మహిళలకు ఏర్పాటు చేయటంపై తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వక్తపరుస్తున్నారని అన్నారు. గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ సోనియా గాంధీ గారు 1946 డిసెంబరు 9న జన్మించారు. 1998 – 2017 నుండి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ 19 సంవత్సరాలు అధ్యక్షురాలిగా వ్యవహరించారు. భారత ప్రధాని అయ్యేవకాశం ఉన్న దేశం కోసం త్యాగపూరితంగా... హృదయ పూర్వక ఎణపాయంగా వదులుకున్నారు. మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగిన శుభవేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరొక్కసారి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. యువనాయకులు, నిపుణులు నల్లపోతుల భాను ప్రకాష్ మాట్లాడుతూ... నూతన ప్రభుత్వం ఏర్పాటుపై హర్షం వక్తపరున్నాము. ఈక్రొత్త ప్రభుత్వం ఐ టి రంగం అద్భుతమైన ఫలితాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్యపల్లి సాంబశివరావ్, నడిమెటి కృాఎష్ణ, నీలం లక్ష్మీనారాయణ, సంగారెడ్డి, ఫజుల్ ఖాన్, గణేష్ యాదవ్,ప్రేమ్ కుమార్ యాదవ్, వెంకటేష్,గడ్డం సురేష్ నేత,తాటి శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# శివతత్వం ప్రచార రథం ప్రారంభం

**తెలంగాణ వ్యాప్తంగా శివ దీక్షను విస్తరిస్తాం**

**శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆద్యాత్మికత ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి రోజులో కొంత సమయాన్ని దైవ సన్నిదిలో గడపాలని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆకాంక్షించారు. తెలంగాణ వ్యాప్తంగా శివదీక్షను విస్తరించడానికి శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్వర్యంలో శివదీక్ష మహిమలు, శివుని గొప్పతనం, వివమాల ధారణ నియమాలు దాని ఫలితాలు వివరిస్తు శివతత్వం రాష్ట్రం మొత్తం విస్తరించడానికి ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ వాహనం ఓం నమఃశివాయ గురు స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మొత్తం తిరిగి శివతత్వాన్ని వివరిస్తుందన్నారు.

# ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రస్నా హిమాలయన్ గులాబ్ షర్బత్

## రస్నా ఉత్తరాఖండ్ పట్ల తన నిబద్ధతను పెంచుకుంది,




హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి): నేడు, ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో, రస్నా తమ రస్నా హిమాలయన్ గులాబ్ షర్బత్, హిమాలయన్ గుల్కండ్, హిమాలయన్ గులాబ్ చైవాన్ప్రాష్లను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. రాష్ట్రంలో రస్నా ఉనికిని పెంచే ప్రయత్నంలో, ఉత్తరాఖండ్ లోయల నుండి సేకరించిన స్వచ్ఛమైన రోజ్ ఆయిల్, రోజ్ వాటర్ వంటి ముడి పదార్థాలను ఉపయోగించి ఉత్పత్తులు తయారు చేయబడతాయి. భారతదేశంలో 12 కర్మాగారాలు భారతదేశంలో 1.6 మిలియన్ల ఔట్లెట్ల కవరేజీతో రస్నా విస్తృతమైన తయారీ, మార్కెటింగ్ ఔట్రీచ్ ద్వారా, 60 కంటే ఎక్కువ దేశాలలో లభ్యతతో భారతదేశం విదేశాలలో ఏకకాలంలో ఉత్పత్తిని విడుదల చేస్తుంది. ముఖ్యంగా భారతీయ గులాబీ ఉత్పత్తులకు ఇప్పటికే డిమాండ్ ఉన్న మధ్య ప్రాచ్యంలో.. ఉత్పత్తికి ప్రపంచవ్యాప్త డిమాండ్తో, రాష్ట్రం నుండి స్థానిక ఉత్పత్తులను పెంచడం ద్వారా రస్నా తన ఉనికిని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రానికి మరింత ఆదాయాన్ని సంపాదించడానికి, రస్నా శాండల్ సిరప్ టర్మరిక్ సిరప్ ఆధారిత కాన్సెంట్రేట్ సిరప్లను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. దీని ముడి పదార్థాలు ఉత్తరాఖండ్ లోయల నుండి కూడా సేకరించబడతాయి. ఉత్తరాఖండ్, ముఖ్యంగా చమోలిలోని పూల లోయ, డమాస్క్ అనే గులాబీ పువ్వులకు ప్రసిద్ధి చెందింది. డమాస్క్ రోజ్ చాలా విలక్షణమైనది, ఎందుకంటే ఇది ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది శతాబ్దాలుగా వివిధ ఆహారం, ఆయుర్వేదం, న్యూట్రాస్యూటికల్ సంబంధిత ఉత్పత్తులకు సంకలితంగా విస్తృతంగా ఉపయోగించబడుతోంది. రస్నా తన వినూత్న ఆర్ అండ్ డి విధానం ద్వారా రాష్ట్రంలోని సహజ పదార్థాలను ఉపయోగించి ఈ రోజ్ సిరప్ను తయారు చేసింది, ఇది పువ్వులలోని యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు గట్ కూలింగ్ లక్షణాల నుండి ఉత్పన్నమయ్యే చికిత్సా ప్రయోజనాలను అందిస్తుంది. వాసన తో పాటు ప్రత్యేకమైన రుచిని మరచిపోదు. ఉత్పత్తి యొక్క. ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్లో వ్యాఖ్యానిస్తూ, రస్నా గ్రూప్ ఛైర్మన్, మిస్టర్. పిరూజ్ ఖంబట్టా మాట్లాడుతూ, ప్రజలకు అనుగుణంగా పనిచేయడానికి రస్నా అంకితం చేయబడింది. ప్రపంచానికి భారతదేశం నుండి ఆహారం గురించి ప్రధాన మంత్రి దృష్టి. మేము స్థానికం కోసం వోకల్ కాల్కు పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. లోకల్ని గ్లోబల్గా మార్చడం ద్వారా దానిని విస్తరిస్తున్నాము. దీని కోసం ఉత్తరాఖండ్ రాష్ట్రం పట్ల మా నిబద్ధతను ప్రదర్శించడానికి, మేము రస్నా హిమాలయన్ గులాబ్ షర్బత్, హిమాలయన్ గుల్కండ్, గులాబ్ చైవాన్ ప్రశాంత్లను ప్రారంభించాం. అదనపు ఉత్పత్తులను పాన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం .ఇవన్నీ ముడి పదార్థాలను ఉపయోగించి తయారు చేయబడతాయి. రాష్ట్రం. ఇది ఉత్తరాఖండ్ రైతులకు వారి ఆదాయాన్ని మెరుగుపరచడం ద్వారా వారి పంటకు మంచి విలువను పొందడం ద్వారా ఎంతో సహాయం చేస్తుంది. వినియోగదారులు సహజమైన జాతి ఉత్పత్తుల వైపు కదులుతున్నారు. ఇటీవలి యూరోమానిటర్ నివేదిక ప్రకారం భారతీయ ఏకాగ్రత సిరప్ మార్కెట్ 2024 నాటికి బిలియన్-డాలర్ల పరిశ్రమగా మారుతుందని అంచనా వేస్తున్నారు. మార్కెట్ లీడర్గా, రస్నా ఈ ఉత్పత్తి వర్గంలో అపారమైన వృద్ధిని ఆశించారు,ఇది వారి గణనీయంగా పెరుగుతుంది. రాబోయే సంవత్సరాల్లో ఉత్తరాఖండ్లో ఉనికి.రస్నా హిమాలయన్ గులాబ్ షర్బత్ రెండు ప్యాక్ సైజులలో 750 మి.లీ రూ.లో లభిస్తుంది. 160 మరియు 600 మి.లీ రూ. 130, దాని 26 డిపోలు, 200 సూపర్ స్టాకిస్టు, 5000 స్టాకిస్టు మరియు 900 సేల్స్ ఫోర్స్ ద్వారా 1.6 మిలియన్ల ఔట్లెట్ల రస్నా యొక్క మముత్ మార్కెట్లో ఉంది.

# ఎన్జీఓస్ కాలనీలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీస్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో కామినేని ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలన్నారు. సంక్షేమ సంఘం వారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని, ఇలాంటివి మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓస్ కాలనీ అసోసియేషన్ ప్రసిడెంట్ పంపన వెంకటేశ్వర్‌రావు, జైపాల్‌రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్, శరత్, రవిశంకర్, మదుసూదన్‌రెడ్డి, శైలేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యులు కార్తీక్, వంశీ, స్లెల్లా, లక్ష్మిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఎల్. బి నగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాతారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు చేశారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బచ్‌పన్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ వేడుకలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్‌కాలనీలోని బచ్‌పన్ స్కూల్‌లో బచ్‌పన్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ రీజినల్ డైరక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీమతి కె. రూపారెడ్డి, వనస్థలిపురం అకాడమిక్ హైట్స్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి కల్పవల్లి, సరూర్‌నగర్ బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ శ్రీ మతి సునీతరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా. ఈ పోటీలలో వనస్థలిపురం, కొత్తపేట్, సరూర్‌నగర్, మన్సూరాబాద్ బచ్‌పన్ స్కూల్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. విధ్యార్థులకు వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల వారిలో శారీరక, మానసిక ఉల్లాసం పెరిగి వారిలో పోటీ తత్వం ఏర్పడుతుందని, తద్వారా వారు చదువులో కూడా పోటీ తత్వాన్ని ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో వనస్థలిపురం, కొత్తపేట, సరూర్‌నగర్,



మన్సూరాబాద్ అడ్మిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో బచ్‌పన్ ఇంటర్ స్కూల్స్ కాంపిటీషన్ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి.

# కీలక మంత్రి పదవులన్ని అగ్రవర్ణాలకు

# నామమాత్రపు పదవులు బిసిలకు కేటాయింపు

- ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉత్తదే
- రాష్ట్రంలో కుల గణన చేపట్టాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి పదవితో పాటు కీలకమైన మంత్రి పదవులు అన్ని అగ్రవర్ణాలకు కెటాయించి కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి బిసిలను మోసం చేశాడని ప్రజా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ఉత్తదే అని మరోసారి నిరూపించుకుందన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ స్థానాలను కెటాయింపుల్లో బిసిలకు ఇవ్వకుండా ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం ఉన్న బిసిలకు రెండునామ మాత్రపు మంత్రి పదవులు కట్టబెట్టి చేతులు దులుపుకుందన్నారు. రాష్ట్రంలో కుల గణనను, గతంలో చేసిన సమగ్ర కుటంబ సర్వేను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని అజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు,

# ఖురేషి కమ్యూనిటీ కుటుంబాల అభివృద్ధే మా సంకల్పం

## - జాతీయ అధ్యక్ష్యులు సానోబార్ అలీ ఖురేషి

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. దేశవ్యాప్తంగా ఉన్న 7 కోట్ల ఖురేషి కమ్యూనిటీ అలాగే ముస్లీం కుటుంబాల అభివృద్ధే మా సంకల్పం అని ఖురేషి కాన్ఫరెన్స్ జాతీయ అధ్యక్ష్యులు సానోబార్ అలీ ఖురేషి స్పష్టం చేశారు. ఖురేషి కాన్ఫరెన్స్ నగర అధ్యక్ష్యులు రహీం ఖురేషి ఆద్వర్యంలో శ్రీరాంనగరలోని ఎస్ఎం ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ అధ్యక్ష్యులు సానోబార్ అలీతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆశ్కీన్ ఖురేషి, జాతీయ మహిళా విభాగం ఇన్‌చార్జ్ మోహిన్ ఖలీల్ ఖురేషి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సానోబార్ అలీ మాట్లాడుతూ మన కుటంబాలు అభివృద్ధి చెందాలంటే అనేక మార్పులు తీసుకరావాల్సిన అవసరముంది ముఖ్యంగా ఆర్దికంగా బ్యాలెన్స్ చేస్తు అంగుఆర్బటాలకు పోకుండా ప్రతీ చోట పిల్లల చదువుపై శ్రద్ధ చూపించాలని సూచించారు. ఆశ్కీన్ ఖురేషి మాట్లాడుతూ ఖురేషి కుటుంబాలు అత్యధికంగా జంతు మాంసం వ్యాపారంపై ఆధారపడి తమ జీవనం సాగిస్తున్న క్రమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాము ఈ మేరకు సంబంధిత శాఖ మంత్రులకు లేఖలు రాయడం జరిగిందని తెలిపారు. మహిళా విభాగం నాయకురాలు మోహీన్ ఖలీల్ ఖురేషి మాట్లాడతూ యువతీయువకులు విద్య పై దృష్టి సారించి తమ మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన అవసరముంది, గతంలో ఉన్న పరిస్థితులు మారిపోయాయి యువతీయువకులు బయటికి వచ్చి చదువుకున్నచో మనముకూడా ఐపీఎస్, ఐఏఎస్, డాక్టర్లు, ఇంజనీర్ కావచ్చని సూచించారు. ఇందు కోసం ఖురేషి కాన్ఫరెన్స్ స్కిల్ డవలప్‌మెంట్, ఉమెన్ ఎడ్యూకేషన్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తుంది తామంతా తోడుగా నిలిచి ప్రతీ వక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కాయకులు ఫసియుద్దీన్ ఖురేషి ,కార్ణటక రాష్ట్ర అధ్యక్ష్యులు అబ్దుల్ నభి ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

### బెంగళూరులోని బిగ్ బుల్ టెంపుల్‌ని దర్శించుకున్న.. టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు

హయత్ నగర్ మేజర్ న్యూస్: శనివారం బెంగళూరు కర్ణాటకలో రాష్ట్రంలోని ఉన్న దొడ్డ గణపతి దేవాలయం మరియు దొడ్డ బసవన్న దేవాలయం బిగ్ బుల్ టెంపుల్ ని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఐ వి ఎఫ్ . ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ అధ్యక్షుడు శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త-స్వప్న దంపతులు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అతి పురాతన గణేశ దేవాలయాలలో ఒకటి - ఏనుగు తల ఉన్న దేవుడు 18 అడుగుల ఎత్తు16 అడుగుల వెడల్పు వినాయకుని విగ్రహం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# శబరిమల మహా పాదయాత్ర విజయవంతం - సోములు యాదవ్ గురుస్వామి





సికింద్రాబాద్ మేజర్ న్యూస్; శ్రీ శబరి గిరీశ మహా పాదయాత్ర సేవా సమితి వారు ప్రకాష్ నగర్ బేగంపేటలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన శబరిమల మహాపాదయాత్ర సన్నిధానంలో స్వామి అయ్యపనీ దర్శనంతో విజయవంతంగా పూర్తి అయింది. ఈరోజు క్షేత్రం నుండి బయలుదేరి స్వాములు పొలిమేడు ద్వారా సన్నిధానాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామి సోములు యాదవ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం కూడా ఇదే తేదీన పాదయాత్రని ప్రారంభిస్తున్నామని తెలిపారు. బొమ్మార్తి బాబు గురుస్వామి మాట్లాడుతూ ఈ పాదయాత్రకు సహకరించిన అందరూ దాతలు, స్వాములు వాళ్ల కుటుంబ సభ్యులకు ఆయువు ఆరోగ్యాలు అందాలని అయ్యప్ప కృాఎపాకటాక్షాలు ఉండాలని కోరారు. మిద్దెల బాలు యాదవ్ గురు స్వామి మాట్లాడుతూ మెడికల్ సేవ చేసిన వారికి వాటర్ సేవ చేసిన వారికి మీకు స్వామియే శరణమయ్యప్ప పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సోములు యాదవ్ గురు స్వామి, బొమ్మర్తి బాబు గురు స్వామి, ఆర్ ఎల్ నాయక్ గురు స్వామి, బాలు గురు స్వామి, నాగరాజు గురు స్వామి, దుబ్బాక సాయికిరణ్, దశ రథ్ డాడీ గురు స్వామి, టిల్లు కృాఎష్ణ గురు స్వామి, చింటూ గురు స్వామి, విఘ్నే ష్ గురు స్వామి, బబ్లు గౌడ్, ఓం ప్రకాష్ స్వామి, జానకి రామ్ గురు స్వామి, నరేష్ గురు స్వామిలతో పాటు120 మంది స్వాములు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజక వర్గం నుండి బీఆర్ఎస్ నుం డి గెలిచిన ఎమ్మెల్యే ముఠా గోపాల్ శని వారం ప్రమాణ స్వీకారం చేశారు **ముషీరాబాద్ మేజర్ న్యూస్**



### మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి : చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9): తుక్కు గూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శని వారం మున్సిపాలిటీలోని రావిరాలలో 3లక్షల వ్య యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

## - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య భారతి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నేటి పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యత వహిస్తున్నారని, ఆహార శైలి కూడా మానవ జీవనానికి పెను ప్రమాదంగా మారిందని, పదేండ్ల ముందు పిల్లలందరూ ఆట పాటలో చిరుకుగా పాల్గొంటూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండేవారని కానీ, ప్రస్తుతం పిలల్లు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లకుండా సెల్ ఫోన్ లకు ఆకర్షితులు అవడంతో వారికి చిన్నతనం నుండే అనేకమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. కావున చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతిరోజు ఉదయం యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారని సూచించారు. అంతేకాకుండా నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి ఇంటిలోనూ పిల్లలకు సెల్ ఫోన్స్ ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, వీలైనంతవరకు పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడే విధంగా ప్రోత్సహిం చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ కుమారస్వామి, పలువురు స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస వన భోజనాలు

## - హాజరైన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం హైదరాబాద్ తూర్పు విభాగం ఆద్వర్యంలో మాన్సూరాబాద్ డివిజన్, ఎం ఈ రెడ్డి గార్డెన్స్ లో కార్తీక మాస వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి విచ్చేసి శాలివాహన కులవృాఎత్తుల గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వేదిక పై ఐక్యంగా కుమ్మర శాలివాహన కులస్తులు ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అందులో నన్ను భాగస్వామిని చేయడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ వనభోజనాల కార్యక్రమాల ద్వారా మన కులస్తులను వివిధ రంగాలలో మనం, మన పిల్లలు నిలదొక్కుకోవడానికి సహాయ సహకారాలు అందివుచ్చుకోవచ్చునని, స్నేహ భావాలు మెరుగుపడతాయని వారిని కొనియాడారు తనవంతు సహాయసహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు తీగుల్లా యాదగిరి, నాంపల్లి రామేశ్వర్, కృాఎష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6గ్యారెంటీలలో భాగంగా మొదటిగా రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హయత్ నగర్ డిపో-1లో శనివారం హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు . డిపో ఆర్ ఎం ఓ సుచరిత తో కలిసి మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి.కాంగస్ కార్యకర్తలు, డిపో సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్‌డి. గదిలో ఫైళ్ళ గోల్‌మాల్‌పై

# నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వాచ్‌మెన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర పశు సంవర్ధక, సినీమాటోగ్రాఫి శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గతంలో మాసబ్‌ట్యాంక్ శాంతినగర్ లోని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కమీషనర్ కార్యాలయంలోగల మాజీ మంత్రి క్యాంపు గదిలోనున్న ఫైళ్ళు చిందరవందరపడిన సంఘటన విషయం శనివారం వెలుగులోకి రావడంతో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి,అక్కడ వాచ్‌మేన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి శనివారం నేరుగా నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనకు సంబంధించి నాంపల్లి పోలీసులు, వాచ్‌మెన్ తెలిపిన వివరాల ప్రకారం..... మహ బూబాబాద్ జిల్లా కేసముద్రంలోని ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన మండల లక్ష్మయ్య (51) మాసబ్‌ట్యాంక్ శాంతినగర్‌లోని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కమీషనర్ కార్యాలయంలో గత 3సంవత్సరాలుగా వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజువారిగా వాచ్‌మెన్ కమీషనర్ కార్యాలయంలో తనకు అప్పగించిన విధులు నిర్వ హిస్తున్నాడు. ఈనెల 8వ తేది రాత్రి 7.00 గంటల ప్రాంతంలో విధులకు హాజరు అయిన లక్ష్మయ్య కార్యాలయంలోగల అన్ని గదులన్ని సరిగ్గా మూసి ఉన్నాయా లేదా అంటూ తనిఖీ చేస్తుండగా, అనుమా నంవచ్చి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఓ.ఎస్.డి. కళ్యాణ్‌కు కేటాయించిన గది తాళాలు తెరిచి ఉండడంతో, అనుమానం వచ్చి గదిలోకి తొంగి చూడగా,ఆ కార్యాలయం గదిలోనున్న ఫైళ్లు అంతా చిందరవందరగా పడి ఉండడం కనిపించిందని వాచ్‌మెన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. నల్ల రంగు కవర్‌లో డాక్యుమెంట్లు పెట్టినట్లుగా ఉందని, ఆ డాక్యుమెంట్లు అన్ని కార్యాలయానికి సంబంధించినంది,అవన్ని ఉంచవల్సిన స్థానంలో కాకుండ డాక్యుమెంట్లు చిందరవందరగా పడి ఉందని వాచ్‌మెన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన వాచ్‌మెన్ ఆ రోజు సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఓ.ఎస్.డి. కళ్యాణ్,కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది అయిన మోహన్, ఏలిజన్, అటెండర్ వెంకటేష్, ప్రశాంత్‌లు వచ్చినట్లుగా తెలిసిందని వాచ్‌మెన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం పోయి,నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందునే కావాలనే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌వద్ద పనిచేసిన ఓ.ఎస్.డి. కళ్యాణ్, ఇతర సిబ్బందివచ్చి డాక్యుమెంట్లను చిందరవందరగా పడేసి ఏవైన కీలకమైన డాక్యుమెంట్లను తీసుకుని వెళ్ళినట్లు తగిన అనుమానాలు వస్తున్నట్లు వాచ్‌మెన్ నాంపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. వాచ్‌మెన్ ఇచ్చిన ఫిర్యాదును నాంపల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. కొండా జానయ్య స్వీకరించారు.

# తెలంగాణ చరిత్రలో సోనియమ్మ పేరు సువర్ణాక్షర లిఖితం

**- స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సంకల్పం సోనియమ్మ సొంతం - కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రె స్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ వనస్థలిపురం పోచమ్మ టెంపుల్‌లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతు అమ్మ వారిని కోరారు. అనంతరం వనస్థలిపురం గౌతమినగర్‌లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో అనాథ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సోనియమ్మ పేరు సువర్ణాక్షఱ లిఖితమన్నారు. స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన సంకల్పం సోనియమ్మ సొంతమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణమాధవి, ఖదీర్, ప్రకాష్, నరేష్, నరసింహయాదవ్, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శాలివాహనుల కార్తీక మాస వన మహోత్సవం

**- పెద్ద ఎత్తున పాల్గొన్న శాలివాహనులు - ఆట పాటలతో అలరించిన మహిళలు, చిన్నారులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశాలీ వాహన సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ తుర్పు ప్రాంత శాలివాహనుల కార్తీక మాస వనబోజన మహోత్సవం శనివారం సహర రోడ్ లోని యం.ఇ రెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్తీక మాస వనబోజన మహోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ తూర్పు ప్రాంతమైన మలక్‌పేట నుండి అబ్దుల్లాపూర్ వరకు, ఇబ్రాహింపట్నం నుండి ఉప్పల్ వరకు గల 33 ప్రాంతాల నుండి దాదాపు 2 వేల మంది కుమ్మర్లు ఈ మహోత్సవానికి హాజరై ఒకరికొకరు పరిచయాలు చేసుకుంటు తమ తమ బంధుత్వాలను కలుపుకుంటు రోజంతా సందడిగా గడిపారు. ఈ సందర్భంగా మహిళల దాండియా కార్యక్రమం ఆహుతులను అలరించింది. కార్యక్రమాన్ని పురస్కరించుకొని శాలీవాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు తీగుళ్ల యాదగిరి మాట్లాడుతూ కుమ్మర్లు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి అందే విధంగా చూడాలన్నారు. ఐకమత్యంతో రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి నారాయణ, కోశాధికారి శిరసవాడ అంజయ్య, సలహాదారులు ఇటిక్యాల వీరయ్య, సభ్యులు ఉపేందర్, మల్లేష్, చంద్రశేఖర్, రమేష్, వెంకట్‌లు పాల్గొన్నారు.



## కార్వాన్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో పదవీ ప్రమాణం చేసిన కౌసర్‌మోహియుద్దీన్‌కు సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గంనుంచి మూడోసారి ఏమ్మెల్యేగా ఏన్నికై శనివారం అసెంబ్లీలో కౌసర్‌మోహియుద్దీన్‌ను పదవీ ప్రమాణం చేసిన నేపథ్యంలో నియోజకవర్గంకు చెందిన పలువురు ఆయననుకల్సి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పాలన





దుండిగల్ మేజర్ న్యూస్ :ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలు చేసిందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. శనివారం ఆలిండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అనంతరం స్థానికంగా ఉన్న అనాథ ఆశ్రమంలో చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి, జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోషి మహేశ్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్, అర్కల విజయ్ గౌడ్, మిద్దెల సీతారాం రెడ్డి, పరశురాం గౌడ్, శ్రీకాంత్ ముదిరాజ్, బైండ్ల దయానంద్, ధర్మారెడ్డి, చెవిటి శ్రీనివాస్, సిరిగల్ల రాజశేకర్, బొట్ల నాగరాజు, సత్యానారాయణ, చింతకింది యాదగిరి, చింతకింది శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప పడిపూజకు రావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లికి చెందిన చింతల దేవేందర్ యాదవ్, మధు సూధన్ యాదవ్ లు శనివారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 10వ తేదీన జరిగే శ్రీ అయ్యప్ప పడిపూజకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపర్చాలి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీలు గెలవాలి -మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

-రాజకీయాల్లో గెలుపోటములు సహజం -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపర్చి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై ప్రసంగిస్తూ..... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే అధికారమని, దేశవ్యాప్తంగా 300 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి చెందినంత మాత్రాన వెనుకాడుగు వేయాదని, రాజకీయాల్లో గెలుపుఓటములు సహాజమని తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో పెద్ద ఎత్తులో బీజేపీ జెండా ఉండాలని, ప్రతి గ్రామంలో బీజేపీ గుర్తు ఉండాలని తెలిపారు. విద్య, వైద్యం అమలు తీరును పరిశీలించేందుకు చేవెళ్ల పార్లమెంట్‌పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను తన సొంత నిధులతో గోవా తీసుకెళ్తానని తెలిపారు. గోవా రాష్ట్రంలో ఏదైన గ్రామాని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతా అభివృద్ధిని చూడడానికి ఈ టూర్ ఉంటుందన్నారు. గోవా ప్రజలు బీజేపీ, మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్రంలో ఎక్కువ రోజులు ఉండదని, రానున్న రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అనుకుంటే విద్యుత్ శాఖలో సైతం లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ బలహీన పడుతుందని తెలిపారు. తెలంగాణలో బీజేపీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

రాజకీయాల్లో గెలుపోటములు సహాజం ః మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,తాను ఓడిన బాధాపడడం లేదని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది ప్రచారం చేసినట్లు నటించారని తెలిపారు. తనకు వచ్చిన ఓట్లు నా వ్యక్తిగతంగా వచ్చిన ఓట్లేనని, ఇండిపెండెంట్‌గా నిలబడ్డ ఓట్లు పడుతాయని తెలిపారు. బీజేపీ పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు.బీజేపీ కండువాతోనే చనిపోతానని తెలిపారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలు తక్కువగా కనిపించారని, ఆయా గ్రామాల్లో పార్టీ బలోపేతం లేదని, కిందిస్థాయిలో పార్టీ బలహీనంగా ఉందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందామని నిరుత్సాహ పడకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలను అధికంగా సాధించుకోవాలని తెలిపారు. పటిష్టమైన నాయకత్వం ఉంటే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ పోటీ చేయాలన్నారు. ఎన్నికలో డబ్బు ప్రభావం ఉండదని, సేవ ప్రభావం ఉంటుందన్నారు. మోడీ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు ప్రతి గ్రామంలో వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విఠల్, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, నాయకులు కంజర్ల ప్రకాష్, ప్రతాప్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఆయా గ్రామాల బూత్‌స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఆమనగల్లులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 9 : అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని మహిళా సాధికారత దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లోని తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం ఆమనగల్లు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా కల సాకారం చేసిన మన తెలంగాణ అమ్మ సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజున తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటిలలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా రూ.10 లక్షల వైద్య సౌకర్య పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుని పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి అని, అణువణువునా భారతీయతను నింపుకొని ఈ దేశ శ్రేయస్సు కోసం మీరు చేసిన త్యాగాలు, కృషి అద్భుతం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ప్రజలు ఆమె రుణం తీర్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజామోద్యమైన జనరంజక పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ఆరు గ్యారెంటీ హామీలలో సోనియా గాంధీ గారి పుట్టిన రోజు నుంచే ప్రారంభించడం సంతోషకరమన్నారు. ప్రజల దీవెనలతో తల్లి సోనియమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించి, తన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎంపీపీ అనిత విజయ్, డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి, యాట నరసింహ, జగన్, కృష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అలీం, శ్రీకాంత్, గాజుల శ్రీను, వాటర్ బాబా, మండ్లీ రాములు, రంజ్యా, నరేష్, రహీం, మైసయ్య, కుమార్, రాఘవేందర్, నాజర్, వస్పుల మావయ్య, వస్పుల శ్రీశైలం, ఫరీద్, డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, సేవాలాల్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, నాయకులు మల్లయ్య, మల్లేష్, సత్యం యాదవ్, వేణు పంతులు, భాస్కర్ రెడ్డి, మహేష్, శ్రీను, అశోక్, షాబుద్దీన్, టౌన్ అధ్యక్ష రామకృష్ణ, తులసిరామ్ రమ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ..

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని హుడా కాలనీ ఉన్నటువంటి ఎస్ఆర్ఆర్ వృద్ధాశ్రమంలో నిత్యవసర సరుకులను మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ఆయుర్ ఆరోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, జితేందర్, కిరణ్‌కుమార్, ముత్యాలు, అహ్మద్‌షాఖాన్, కస్తూరిసతీష్, మహేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, పృధ్వీరాజ్, ఇందిరరెడ్డి, ప్రభావతి, సావిత్రి, ఇమ్రాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## అండగా నేనుంటా : తోలేటి శ్రీకాంత్



విజయవాడ, మేజర్ న్యూస్: పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం వృత్తి రీత్యా కమ్మరి చేతి వృత్తి. ఇటీవల కాలంలో ఆయన కుమారుడు ప్రమాదవశాత్తు గాయపడడం జరిగింది.చికిత్స నిమిత్తం విజయవాడలోని రెయిన్ బో హాస్పిటల్ చేర్పించి చికిత్స అందిస్తున్నారు.విషయం తెలుసుకున్న ఆంధ్ర రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ హుటా హుటిన ఆసుపత్రి కి చేరుకుని చికిత్స పొందుతున్న బాబును చూసి,తల్లిదండ్రులను కలిసి పిల్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని,మీరేమి కంగారు పడకండి నేనున్నాను అని ధైర్యం చెప్పి,సంభందిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,తగిన సాయం అందేలా చూస్తానని బరోసా కల్పించారు.

## మూడవసారి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మూడవసారి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కెపి వివేకానంద్ శనివారం ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం కెపి వివేకానంద్ మాట్లాడుతూ మూడవసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కల్పించిన బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 9): తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దుబ్బచర్ల గవర్నమెంట్ ఆసుపత్రులలో పేషెంట్లకు పండ్లు ,బ్రెడ్ ప్యాకెట్లు బిస్కెట్స్ పంఫిణి చేశారు.అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మహిళలకు విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్, సుధాకర్,రమేష్ ,రాఘవేందర్, జగదీష్, రఘుపతి,ఏర్పుల గణేష్,శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు సముచిత స్థానం

ఆమనగల్లు మేజర్ న్యూస్ డిసెంబర్ 09 కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు గౌరవం, సముచిత స్థానం దక్కుతుందని నాయకులు చెప్పారు .శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ఎంపీపీ అనిత, నాయకులు ప్రారంభించారు .అనంతరం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొలి రోజే హామీల అమల్లో భాగంగా తొలి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వారు కొనియాడారు. అదే సమయంలో ఆరోగ్యశ్రీ పథకం స్థాయి 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజాబిష్టం మేరకు పాలన అందించే ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలుస్తుందని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు .కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ కృష్ణ నాయక్ జగన్ మానయ్య విజయ్ శ్రీకాంత్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.